నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, జూన్ 28 : వర్షాకాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకుగాను విద్యుత్ మరమ్మతు పనుల నిమిత్తం శనివారం ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డివిజన్ డీఈ హనుమంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ పూర్ణోదయ కాలనీ, 11కేవీ సైదాబాద్ ఫీడర్ల పరిధిలో ఉదయం 11 గంటల నుంచి 11 : 30 వరకు, 11కేవీ ఎస్ఆర్టీ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, 11కేవీ ఎంఆర్ఓ ఆఫీస్, 11కేవీ అభాస్ వాటర్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 12: 30 వరకు, 11కేవీ నూర్‌ఖాన్ బజార్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12గంటల నుంచి ఒంటి గంట వరకు ఆయా ఫీడర్ల పరిధిలోని ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

శుభాకాంక్షలు

ఎల్బీనగర్, జూన్ 28: ఎల్బీనగర్ జోనల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న హేమంత్ కేశవ్ పాటిల్‌ను గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్ధం ప్రేం మహేశ్వర్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. గడ్డిఅన్నారం డివిజన్ అభివృద్ధికి సహకారం అందించాలని, ప్రధాన సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ జోనల్ కమిషనర్‌ను కోరారు.

కాలనీల అభివృద్ధికి కృషి

ఉప్పల్, జూన్ 28 : కాలనీల అభివృద్ధికి కృషిచేస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిలుకానగర్ డివిజన్‌లోని ధర్మపురికాలనీలో రూ.14 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్

- ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
- కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వాలి
- ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

బడంగ్‌పేటలో కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, జూన్28: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు దేశంలో ఎక్కడ లేవని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజక వర్గంలోని బడంగ్‌పేట, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడబిడ్డల పెండ్లిలకు సహాయం చేయాలని పెద్ద మనుస్సుతో కేసీఆర్ మేనమామగా కల్యాణ లక్ష్మి పథకం ప్రవేశపెట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆలస్యంగా పథకాలు అందజేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కల్యాణ లక్ష్మి, షాదీముబారక్‌తో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పారన్నారు. గతంలో కేసీఆర్‌ప్రత్యేక నిధుల కోసం రూ. 150 కోట్లు కేటాయించారని గుర్తు చేశారు. హెచ్ఎండీఏ నుంచి రూ.95 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ ఉన్న కారణంగా పనులు చేయలేక పోయామన్నారు. రూ. 250 కోట్లను రద్దు చేశామన్నారు. వాటిని వెంటనే విడుదల చేయాలన్నారు. నియోజక వర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలన్నారు. ప్రజల అవసరాల కోసం నిధులు విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కమిషనర్ రఘుకుమార్ ఉన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

అభివృద్ధిని అడ్డుకోవడం కక్ష సాధింపే..

పహాడీషరీఫ్: రాజకీయ కక్షలతో అభివృద్ధిని అడ్డుకోవడం హేయమైన చర్యగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం నియోజకవర్గంలోని జల్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో 45 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభు త్వం ఆడ బిడ్డల ఉన్నతి కోసం ఎంతటి కష్టా లు వచ్చినా ఎక్కడ లోటు లేకుండా కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలకు కావలసిన నిధులను సమకూరుస్తూ వచ్చిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలకు నిధులు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ రూ. 250 కోట్లను మంజూరు చేశారని గుర్తు చేశారు. ప్రజా అభివృద్ధిని కాంక్షించే ప్రభు త్వం హెచ్ఎండీఏ నుంచి రూ. 90 కోట్ల నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కింద నాటి ప్రభుత్వం నిధులను మంజూరు చేసిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిధులను అడ్డుకుంటూ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఫర్హానా యూసుఫ్ పటేల్, కమిషనర్ వాణిరెడ్డి, కౌన్సిలర్లు యాహియా శంషొద్దీన్, దస్తగిరి, కో ఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్దన్, వాసుబాబు, అర్జున్ పాల్గొన్నారు.

ఘనంగా బ్రహ్మోత్సవాలు

ఎల్బీనగర్, జూన్ 28: శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం చేశారు. 108 కలశాలతో స్వామి వారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని గడ్డిఅన్నవర క్షేత్రంలో వెలసిన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ వూర నర్సింహగుప్త, వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయంలో బేరి పూజలు, 12 రకాల ప్రసాదాలతో నైవేద్యం తదితర కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఆలయంలో భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వూర నర్సింహగుప్త, సలహాదారులు రమణయ్య, కోశాధికారి మార్గం రమేశ్, మాజీ చైర్మన్ సూరిశెట్టి వీరేశం, బచ్చు సత్యనారాయణ, శ్రీనివాస్, చిదర నాగేందర్, కుమారస్వామి , వక్కలంక శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎం సహాయనిధి

ఎల్బీనగర్, జూన్ 28: పేదలకు సీఎం సహాయనిధి అండగా ఉంటుందని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త అన్నారు. శుక్రవారం కొత్తపేటలోని తన నివాసంలో జనగాంకు చెందిన బాధితులు అశోక్‌కు రూ. 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దయానంద్ గుప్త మాట్లాడుతూ పేదలకు ఆధునిక వైద్యం అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ దోహదం చేస్తుందన్నారు.

చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త

అండర్‌పాస్ స్థానంలో ఫ్లైఓవర్ ఏర్పాటు చేయాలి



మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్లు నర్సింహారెడ్డి, నవజీవన్‌రెడ్డి

మన్సూరాబాద్, జూన్ 28: విజయవాడ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పనామ, సుష్మ చౌరస్తాలో ఏర్పాటు చేస్తున్న అండర్‌పాస్ రోడ్డు వలన ఎంతో మంది వ్యాపారులు రోడ్డున పడే అవకాశం ఉందని.. మానవతాదృక్పథంతో ఆలోచించి అండర్‌పాస్ స్థానంలో ఫ్లైఓవర్లను ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం హైటెక్స్‌లోని ఆర్ అండ్ బీ కార్యాలయంలో రోడ్లు, భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ అండర్‌పాస్ రోడ్ల నిర్మాణాలపై ప్రజలకు ఉన్న అనుమానాలను నివృత్తి చేసేందుకు ఆర్‌అండ్‌బీ అధికారులు సదరు ప్రాంతంలో పర్యటించి పనులను పరిశీలించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న కాలనీలకు వెళ్లేందుకు చింతలకుంటలోని దుర్గావిలాస్ హోటల్ వద్ద, హయత్‌నగర్ వరకు పలు చోట్ల యూటర్న్‌లు ఉండే విధంగా ప్రణాళికలు చేపడుతామని మంత్రి, ఆర్‌అండ్‌బీ అధికారులు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

కార్మికుల సేవలు వెలకట్టలేనివి

పారిశుధ్య కార్మికులకు రిక్షాలను అందజేస్తున్న కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

చంపాపేట, జూన్ 28: చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు జీహెచ్ఎంసీ విభాగం నుంచి పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని కాకతీయ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కాలనీ పరిశుభ్రతను దృష్టిలో పెట్టుకుని సొంత ఖర్చులతో పారిశుధ్య కార్మికులకు చెత్త రిక్షాలను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కాలనీ సంక్షేమ సంఘాలు, ఆయా కాలనీల వాసులందరూ శుభ్రత కోసం ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అనంతరం పారిశుధ్య కార్మికులను కార్పొరేటర్ శాలువాతో సత్కరించి సన్మానించారు. కార్మికులు కాలనీ వాసుల సహకారం తీసుకుని పరిశుభ్రత పాటించే విధంగా కృషి చేయాలని కార్మికులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రఘుపతి, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి ఉపాధ్యక్షుడు అమినుద్దీన్, యాదగిరి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

లక్ష్మీనగర్ కాలనీలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ శ్రీవాణి

ఆర్కేపురం, జూన్ 28 : సరూర్‌నగర్ డివిజన్‌లోని సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ పేర్కొన్నారు. మార్నింగ్ వాక్‌లో భాగంగా లక్ష్మీనగర్ కాలనీలో డీసీ సుజాతతో కలిసి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం పోయేంత వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాలనీల్లో ఎటువంటి సమస్యలు ఉన్నాగాని ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అవసరం ఉన్న ప్రతి కాలనీలో దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.

వృద్ధాశ్రమంలో దుస్తులు పంపిణీ

మలక్‌పేట, జూన్ 28: వృద్ధాశ్రమాల్లో ఉంటున్న వృద్ధులకు చేతనైనా సహాయం చేసి మానవత్వాన్ని చాటుకోవాలని శ్రేష్ట ఫౌండేషన్ ఫౌండర్ సీఈవో ఎఫ్రాయిం అన్నారు. శ్రేష్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మూసారాంబాగ్‌లోని ప్రభుత్వ వృద్ధాశ్రమంలో వృద్ధులు, వికలాంగ స్త్రీలకు చీరలు, డ్రెస్ మెటీరియల్ పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు ఎఫ్రాయిం మాట్లాడుతూ దాతల సహకారంతో వందమందికి దుస్తులు పంపిణీ చేయటం జరిగిందని, ముమ్ముందు మరింత ఎక్కువమందికి సహాయ పడాలన్నదే తమ ఉద్దేశమని ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ ఇన్‌చార్జి పారిజాత, నర్సింగ్ కేర్ టేకర్ సారా, దాత పావని, వలంటీర్ రమ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 28: ఓయూ పరిధిలోని బ్యాచ్‌లర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సు పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. ఈ కోర్సు మూడో సెమిస్టర్ మెయిన్, మొదటి సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్, రెండో సెమిస్టర్ సప్లమెంటరీ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు మెమోలను మూడు వారాల తర్వాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. రివాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి, వచ్చే నెల 4 లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుంతో వచ్చే 6 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి వచ్చే నెల 4 లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www. osmania. ac.inలో చూసుకోవచ్చన్నారు.

బీఈడీ పరీక్షా ఫీజు స్వీకరణ

ఓయూ పరిధిలోని బీఈడీ కోర్సు పరీక్షా ఫీజు ను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. ఈ కోర్సు నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షా ఫీజును వచ్చే నెల 22 లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.200 అపరాధ రు సుంతో 25 వరకు చెల్లించ వచ్చన్నారు. ఈ పరీక్షలను ఆగస్టు, సెప్టెంబర్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. వివరాలకు వెబ్‌సైట్ www. osmania.ac.inలో చూసుకోవచ్చన్నారు.

ఎంసీఏ పరీక్షా ఫలితాలు విడుదల

ఓయూ పరిధిలోని ఎంసీఏ కోర్సు పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. ఎంసీఏ (సీబీసీఎస్) (రెండేండ్ల కోర్సు) సెమిస్టర్, ఎంసీఏ (సీడీఈ) (సీబీసీఎస్) రెండో సెమిస్టర్ పరీక్షా ఫలితాలను విడుదల చేశామని చెప్పారు. ఫలితాల కోసం www. osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

అపర చాణక్యుడు పీవీ నర్సింహారావు

ఎల్బీనగర్, జూన్ 28: అపర చాణక్యుడు పీవీ నర్సింహారావు తెలుగువారికి గర్వకారణమని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త అన్నారు. దివంగత ప్రధాని, భారతరత్న పీవీ నర్సింహా రావు జయంతి సందర్భంగా శుక్రవారం పీవీ ఘాట్‌లో ఎమ్మెల్సీ సురభి వాణి దేవితో కలిసి ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త నర్సింహారావు చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దయానంద్ గుప్త మాట్లాడుతూ దేశ ప్రజలను మెప్పించే రీతిలో పాలించిన పీవీ నర్సింహారావు అందరికీ ఆదర్శప్రాయుడని అన్నారు. బహుభాషా వేత్త, ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు పీవీ అని గుర్తుచేశారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీలు సురభీ వాణీదేవి, బొగ్గారపు దయానంద్ గుప్త

పీవీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ వాణీదేవి, ఉపేందర్‌రెడ్డి

బడంగ్‌పేట్‌లో...

బడంగ్‌పేట్: మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు జయంతి కార్యక్రమాన్ని బ్రాహ్మణ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాఘవరావు, ప్రమోదర్ కొటార్, ప్రకాశ్, శ్రీరామ్, మూర్తి, యాదగిరిరావు, మహారాజ్, సంతోష్, బద్రీ, రాజేశ్వరశర్మ, తదితరులు పాల్గొన్నారు

అల్కాపురి చౌరస్తాలో...

ఆర్కేపురం : పీవీ నర్సింహారావు తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణల ఫలితంగానే దేశాభివృద్ధి జరిగిందని ఎమ్మెల్సీ వాణీదేవి అన్నారు. శుక్రవారం అల్కాపురి చౌరస్తాలో మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ వాణీదేవి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు చిలుకా ఉపేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పీవీ నర్సింహారావు విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు అంటే ఒక చరిత్ర అని, గ్రామీణ ప్రాంతం నుంచి ప్రధానిగా ఎదిగి దేశానికి ఎనలేని సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బండి మధుసూదన్‌రావు, శశింధర్‌రావు, తలాటి రమేశ్ నేత, సురేంద్ర కుమార్, బొడ్డుపల్లి మహేందర్, పగుడాల శ్రీశైలం, జహంగీర్, నరేశ్, సంతోష్ తదితరులు ఉన్నారు.

పీవీ నర్సింహారావు చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న బ్రాహ్మణ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు

నివాళులర్పిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింగాల హరిగౌడ్ తదితరులు

సున్నం చెరువు కట్ట పరిశీలన

కందుకూరు, జూన్ 28 : సున్నం చెరువు కట్టకు నిధులు మంజూరు చేసి మరమ్మతులను చేపడుతానని ఎంపీడీవో సరిత తెలిపారు. ఈ నెల 26న నమస్తే తెలంగాణ దిన పత్రికలో ప్రచురితమైన సున్నం చెరువు కట్టకు పగుళ్లు అనేక కథనానికి స్పందించిన ఆమె ఏపీఓ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి అధికారులతో కలిసి శుక్రవారం పగుళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధులను మంజూరు చేసి మరమ్మతులను చేపడుతామని పేర్కొన్నారు.ఎన్ఆర్ ఈజీఎస్ పథకం ద్వారా ముళ్ల కంచెను తొలగిస్తామని తెలిపారు. పగుళ్లను పూడుస్తామని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా డీఆర్‌డీఏ అధికారులకు సమస్యను వివరిస్తామని తెలిపారు. ఆమె వెంట ఏపీఓ రవీందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివశంకర్ గౌడ్, నాయకులు తాల్ల బాలేశ్ ముదిరాజ్, నర్సింహ, రైతులు పాల్గొన్నారు.

కట్టను పరిశీస్తున్న ఎంపీడీవో సరిత

నేడు సీసీ రోడ్లకు శంకుస్థాపన

కందుకూరు: రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి కోరారు. శనివారం ఉదయం 11 గంటల నుంచి మండల పరిధిలోని గ్రామ అనుబంధ గ్రామం శ్యామగడ్డగ్రామంతో పాటు కందుకూరు, పులిమామిడి, దన్నారం గ్రామాల్లో అండర్‌డ్రైనేజీ, సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేస్తారని తెలిపారు.అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

డ్రైనేజీ లైన్లు వేయాలి

ఎల్బీనగర్, జూన్ 28: చైతన్యపురి డివిజన్‌లోని దుర్గానగర్ కాలనీలో డ్రైనేజీ లీకేజీ సమస్యలు ఉన్నాయని కాలనీవాసుల ఫిర్యాదు మేరకు కాలనీని సందర్శించి సమస్యలను పరిశీలించిన కార్పొరేటర్ రంగా నర్సింహగుప్త సమస్యలకు కారణం అవుతున్న పాత డ్రైనేజీ లైన్ స్థానంలో నూతన డ్రైనేజీ లైన్లను వేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు వినోద్ యాదవ్ పాల్గొన్నారు.

గుండెవ్యాధులకు మెరుగైన వైద్యసేవలు

సైదాబాద్, జూన్ 28 : హృద్రోగస్తులకు అత్యాధునిక సాంకేతిక వైద్య పరిజ్ఞానంతో అత్యున్నతమైన వైద్య సేవలను అందించటానికి కార్డియాలజీ విభాగాన్ని ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామని ఓనస్ రోబోటిక్, కార్డియాక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండీ డాక్టర్ బాలరాజు నాయుడు తెలిపారు. శుక్రవారం చంపాపేటలోని హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా అడ్వాన్స్‌డ్ కార్డియా టెక్నాలజీతో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీతో అత్యాధునిక వైద్య సేవలను అందించే కార్డియాలజీ విభాగాన్ని ఆదివారం రాష్ట్ర ప్రణాళిక మండలి వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి, పర్యాటకాభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాశ్ రెడ్డి, ఎమ్మెల్యేలు జాఫర్ హుస్సేన్ మెరాజ్, అహ్మద్ బలాల, డాక్టర్ వంశీ కృష్ణ అతిథులుగా హాజరై ప్రారంభిస్తారన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT L.B.NAGAR

O.S.NO.1123 OF 2022

Between:
M/s. Canara Bank, Meerpet Branch ...PLAINTIFF
And
Mrs Mudavath Mothi ...DEFENDANT
TO
M/s Mudavath Mothi W/o M. Lalu, Aged about 51 Years, Occ: Business, R/o Plot B No.62, Sri Vinayaka Colony, Gurramguda Balapur Mandal Ranga Reddy Telangana-501510.
Also at
D No 4-33, Sarvodaya Nagar, Balapur Mandal, Meerpet, Rangareddy, Telangana - 500097
....DEFENDANT

Whereas, the Plaintiff Bank has instituted the suit for recovery of money against the above defendant for a sum of **Rs. 10,31,711/-** (Rupees Ten Lakhs Thirty One Thousand Seven Hundred and Eleven Only) together with current and future interest, costs and for other reliefs. The above mentioned Defendant is therefore hereby directed to appear before the Hon'ble Court on **09-07-2024** at 10.30 AM in person or by a Pleader / Advocate duly instructed as to why the relief prayed for should not be granted. Take notice that in case of default the suit will be heard and determined ex-parte in your absence.

///BY ORDER OF THE COURT//
M.Srinivas, Advocate
Flat No.501, 5th Floor, Maturi Bhavan, H.No. 3-4-764 & 499/4, Barkatpura, Hyderabad-500 027
COUNSEL FOR PLAINTIFF